

బీఆర్ఎస్ తరుపున హయత్‌నగర్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి



ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాగోలు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, యువకులు



వృద్ధురాలిని కారు గుర్తుకు ఓటెయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్

# ప్రతిపక్షాలకు స్థానం లేదు

- సంక్షేమం, అభివృద్ధికి పట్టం కట్టండి
- ఇంటింటికీ ప్రచారంలో ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



బంజారాకాలనీ, పరిసర కాలనీల నుంచి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నేతలు

ఎల్బీనగర్, నవంబర్ 14 : తెలంగాణలో ప్రజల పార్టీ బీఆర్ఎస్ అని, ప్రతిపక్ష పార్టీలకు స్థానం లేదని ఎల్బీన గర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్‌నగర్ డివిజన్‌లోని బంజారాకాలనీ, పరిసర కాల నీల నుంచి యువ నాయకుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో వంద మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరగా, నాగోలు డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకులు బద్దం శ్రీధర్ గౌడ్, బద్దం నరేందర్ గౌడ్, కొలన్ చంద్రశేఖర్ ఆజాద్‌ల ఆధ్వ ర్యంలో నాగోలు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయ కులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లా డుతూ ప్రజలు సంక్షేమం, అబివృద్ధికి పట్టం కట్టాల న్నారు. మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్‌రెడ్డి, బీఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్, భాస్కర్ సాగర్, మల్లేశ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధిని చూసి ఓటెయండి**

హయత్‌నగర్, నవంబర్ 14 : సీఎం కేసీఆర్ పాల నలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్షాలకు స్థానంలేదని, ప్రజా సంక్షేమం, చేపట్టిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అభ్యర్థించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాల మాటలు నమ్మి ప్రజలు మోస పోవద్దన్నారు. మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, బీఆర్ఎస్ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు గుడాల మల్లేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు భాస్కర్‌సాగర్ పాల్గొన్నారు.

**హయత్‌నగర్‌లో ఇంటింటికీ ప్రచారం..**


డివిజన్‌లోని అన్మగల్ హయత్‌నగర్, ముదిరాజ్ కాలనీ, కమలానగర్, హైకోర్టు కాలనీ, ద్వారకామయిన గర్ కాలనీల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వేర్వే రుగా కలిసి ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

**పని చేసే నాయకుడిని గెలిపించండి..**


ఎల్బీనగర్, నవంబర్ 14 : మాటలు చెప్పే నాయకు లను నమ్మ వద్దని, నిత్యం ప్రజల్లో ఉండి సేవ చేసే ప్రజా నాయకుడు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని జయ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్, ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్‌రెడ్డి సతీమణి దేవిరెడ్డి కమలారెడ్డి అన్నారు. మంగళవారం చైతన్యపురి డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సతీమణి దేవిరెడ్డి కమలారెడ్డి ప్రారంభించిన అనంతరం జీపులో భారీ ర్యాలీతో డివిజన్‌లో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు తోట మహేశ్‌యాదవ్, సీనియర్ నాయకులు సోంటి చంద్రశేఖర్‌రెడ్డి, తులసీదాస్, పవన్, సుదర్శన్‌రెడ్డి, వీరన్న, చిన్నాయాదవ్‌పాల్గొన్నారు.

**గడ్డిఅన్నారంలో ఇంటింటి ప్రచారం..**

ఎల్బీనగర్ అసెంబ్లీ స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ గడ్డిఅన్నారం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు.



గడ్డిఅన్నారం డివిజన్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్



బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కొత్తపేట డివిజన్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి



చైతన్యపురి డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్న సుధీర్‌రెడ్డి సతీమణి కమలారెడ్డి



సుధీర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్న సుధీర్‌రెడ్డి సతీమణి, జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలారెడ్డి

## బీఆర్ఎస్‌కే నాయీ బ్రాహ్మణుల మద్దతు



సుధీర్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న కొత్తపేట డివిజన్ నాయీ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి

ఎల్బీనగర్, నవంబర్ 14 : ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి కొత్తపేట డివిజన్ నాయీ బ్రాహ్మణ సంఘం సంపూర్ణ మద్దతు తెలిపింది. కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మణ సంఘం కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్‌రెడ్డిని కలిశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తమకు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటుగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పాలనకు తామంతా మద్దతు ఇస్తున్నామన్నారు. తాము కారు గుర్తుకు ఓటు వేసి ఎల్బీనగర్ నియోజక వర్గంలో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల సంక్షేమా నికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ లింగాల నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్, విశ్వేశ్వ ర్‌రెడ్డి, రాగిరి ఉదయ్ గౌడ్, నాయీ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు భాస్కర్, స్వామి, మహేశ్‌కుమార్, భీమా, మురళి, ప్రవీణ్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం



కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశంకురుమ

మన్సూరాబాద్, నవంబర్ 14: పేదల సంక్షేమం కోసం తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆద ర్శంగా తీసుకుంటున్నాయని ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం కురుమ తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా మంగళవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధి హకీమాబాద్, ఆగమయ్యకాలనీతో పాటు గణేశ్‌నగర్‌కాలనీలో ఆధ్యాత్మిక గురువు మౌలానా బాబాను కలుసుకుని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా యెగ్గె మల్లేశంకురుమ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మున్సిపల్ మంత్రి కేటీఆర్ సహకారంతో ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆదర్శంగా తీర్చిదిద్దారని తెలిపారు. ఎల్బీన గర్ ప్రధాన కూడళ్లలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యను ప్రజలకు విముక్తి కల్పించేందుకు వేలాది కోట్లతో ఫ్లైఓవర్, అండర్‌పాస్ రోడ్ల నిర్మాణాలు చేపట్టి ట్రాఫిక్ ఫ్రీజోన్‌గా తీర్చిదిద్దారని తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వార నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి మంచినీటి వసతి కల్పించారని తెలిపారు. మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్య క్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు పోచబోయిన ఈశ్వరమ్మయాదవ్, పురుషోత్తంరెడ్డి, పోచబోయిన జగదీశ్‌యాదవ్, టంగుటూరి నాగరాజు, రుద్ర యాదగిరి, జగదీశ్‌గౌడ్, ఏలుకొండ రాంకోటి పాల్గొన్నారు.